గ్రహస్థితి:

మేషంలో కేతువు. వృషభంలో శుక్రుడు; మిథునంలో రవి. బుధుడు, 28 వ తేదీ సాయంత్రం వరకు మిథునంలో, తరువాత కర్కాటకంలో. కన్యలో గురువు; తులలోరాహువు; వృశ్చికంలో శని; మీనంలో కుజుడు, చంద్రుడు వృశ్చిక ధను ర్మకర కుంభాలలో.

* * * *

బంగారం ధర 29, 30 తేదీలలో తగ్గవుంటే, తరువాత పెరుగుతుంది.

వేరుసెనగ పప్పు, నూనె ధరలు 1, 2, 3, 4 తేదీలలో తేలిగా ఉంటవి.

తారాబలం-చంద్రబలం

1958 జూన్ 29 వ తేదీ ఆదివారంనుంచి జూలై 5 వ తేదీ శనివారంవరకు

మేషం: [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

గత వారంకన్నా, ఈ వారం యింకా కొంత ప్రోత్సాహకరంగా వుంటుంది. చిక్కులలోనుంచి బయట పడతారు. అప్పులు కాలవలసిన సహాయం చేస్తారు. డబ్బు యిబ్బందులు వుండవు. వ్యాపార విషయాలలో వారం మొదటి సగం రోజులలో దూర ప్రయాణాలు చేస్తారు. బుద్ధిబలంతో అధికారుల వల్ల పనులు సాధించుకొన గలుగుతారు. ఆరోగ్యంలో యీ వారం పెద్ద చిక్కులు రాకపోయినా,చిక్కులు వస్తవేమోననే భయం మాత్రం ఏర్పడుతూ వుంటుంది. కుటుంబంలో శుభ కార్యాలు ఆలోచనప్రకారం కలిసివస్తవి. వృత్తి, ఉద్యోగాలలో శ్రమ ఎక్కువ. 2, 3 తేదీలలో గౌరవం; దైవ కార్యాలు.

వృషభం: [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం చాలా అనుకూలంగా వుంటుంది. ప్రారంభించిన ప్రతి ప్రయత్నంలోను విజయం లభించే అవకాశాలు కనబడుతవి. మాట పలుకుబడివల్ల పదిమందికి నాయకుడుగా వుంటారు. సాధు సజ్జన సమాగమం జరుగుతుంది. అనేకమందికి ఉపకారం చేయడం జరుగుతుంది. పొదుపు వ్యవహారాలలోదిగువద్దు. కొందరు ఆధారంలేని ఆశలను రేపి, మీచేత డబ్బు దండుగలు చేయించి మిమ్ములను చిక్కులలోకి లాగటానికి ప్రయత్నించవచ్చు. మీ గ్రహబలిష్ఠాత్మ ఆకస్మాత్తుగా వ్యయం, అధ్వన్నం వచ్చే అవకాశాలు కనబడటం లేదు. అందువల్ల జాగ్రత్తగా వ్యవహరించండి. వృత్తిలో ప్రోత్సాహకరమైన మార్పులు వచ్చి స్థిమితం ఏర్పడుతుంది. 29,30 తేదీలలో త్రివృట; అనారోగ్యం.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పా.]

అతిశయం హెచ్చుగా పెరుగుతవి. పెద్దస్థితులలో ఉంటేవారి స్నేహబలం లభిస్తుంది. స్థిరాస్తి విషయంలో మీరు చెయ్యదలుచుకున్న లేదా చేసేపనులు నిరాటంకంగా నెరవేరుతవి. అప్రయత్నంగా, యీ వారంకొన్ని లాభాలు చేతికి రావటం పదిమందిలో 'ఘటికుడు' అనిపించుకొనటం జరుగుతుంది. ఈ వారం యింత విజయవంతంగా తుంది. ఈ వారం యింత విజయవంతంగా

కావలెను

మా ఫిమేటేషన్ నగలు అమ్మటానికి జీతం మీద కాని, కమిషన్‌మీద కాని, ఏజంట్లు కావలెను. ఆకర్షణీయమైన షరతులు. కాంపిల్ పెట్టకు ఉచిత జాబితాకు, వివరములకు యింగ్లీషులో వ్రాయండి.

MODERN JEWELLERS (A.P.M.)
GOAL BAGH
AMRITSAR.

నేవల్‌స్టోర్సు డిపో, విశాఖపట్నం.

ది 17—7—58 గురువారం ఉదయం 10 గంటలకు విశాఖపట్నం—6, నేవల్ స్టోర్సు డిపో వద్ద ఇనుము, ఇత్తడి, రాగి, అల్యూమినియం, సీసపు ముక్కలు, కర్ర ముక్కలు, పాత్రేజి పాయిగ్రి బహిరంగ వేలము ద్వారా అమ్మబడుతాయి. జూలై 15, 16 తేదీలలో సరుకు చూసుకొనవచ్చును. పాట గెల్చినవారు వెంటనే 25% సొమ్ము డిపాజిటుగా చెల్లించి, మిగత సొమ్ము అరు పని రోజులలోగా చెల్లించాలి. ఇతర వివరాలు డిప్యూటీ నేవలు స్టోర్సు ఆఫీసరు, విశాఖపట్నం—6, వారి నుండి పొందవచ్చును. డిపి—203 (1)

దొంగలనుండి, అడవిమృగాల నుండి కాపాడుకొనండి



దృఢమైన ఈ రివాల్వర్ 6 ఆటోమటిక్ షోటాలను కాల్చును. వనజీవులకు, ప్రయాణాలకు, డ్రామాలకు బాగా పనికివస్తుంది. తేలికైనది. వివిధపైజులలో దొరకును. పెద్ద ధ్వనియిచ్చును. కండ్లు మిరుమిట్లుగొలిపే నిప్పు రవ్వలు లేవు మిమ్ము అపాయము నుంచి కాపాడును.

ధర	నం. 777	888	999
	రు. 8-50	10-50	15-00

25 షోటాలు ఉచితం. 25 అదనపు షోటాలు రు. 1.50 న. పై. 100 షోటాలు రు. 5 —, షోలు నంచి రు. 6 —, ఆయిల్ బాటిల్ రు. 1/—, పోస్టేజి రు. 2/— రెండు అంతకంటె ఎక్కువ పిస్టల్సుకు ఆర్డరు యిస్తే పోస్టేజి ఉచితం. వి. పి. గా పంపబడును. కైసెన్స్ అవసరం లేదు.

ATOMIC CORPORATION (A.P.)
Post Box No. 4089, Bombay-7.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

గడచిన నాలుగైదు వారాలకన్నా ఈ వారం యెక్కువగా బాగుంటుంది. విరోధులు తగ్గుతారు. కొన్నాళ్లనుంచి మీ దారికి అడ్డు తగులుతూ ఉన్నవారు తొలగుతారు. వ్యతిరేక శక్తి సామర్థ్యాలు చూసి, సాటి సంఘంలో లోగడకన్నా ఉన్నత స్థితి సంపాదించుకొనగలుగుతారు. ఈ వారం స్థిరాస్తిని పెంచుచేసుకొనగలరు. డబ్బు రాబడిలో పెరుగుదల కనబడుతుంది. అప్పులకు మీరు సహాయ చెయ్యటం, భారివల్ల మీకు సహాయం పొందడం జరుగుతుంది. కోర్టు వ్యవహారాలలో వారం రెండవ సగంలో కొన్ని అనుకూల సూచనలు కనబడుతవి. ఆరోగ్యం విషయంలో కొంత జాగ్రత్తగా ఉండాలి. వృత్తి వ్యాపారాలలో స్థానం మార్పులు వచ్చే అవకాశాలున్నవి. 4,5 తేదీలలో గాయాలు; అప్పుల విషయంలో అప్రియ వార్తలు.

సింహం: [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

స్థిరాస్తికి సంబంధించిన వ్యవహారాలలో మీరు చాలా జాగ్రత్తగా వుండాలి. ఈ సంబంధంలో గ్రహబలం సరిగా లేదు. శ్రమ, ఖర్చులు ఎక్కువ. ఇంటువల్ల ప్రయోజనం తక్కువ. అంతేకాకుండా ఈ విషయంలో కొత్తగా చిక్కు వ్యవహారాలు తల యెత్తవచ్చు. కోర్టు కచేరీలలోని వమల విషయంలో, ఇంతవరకు మీకు సహాయం చేస్తామన్న వారు యిప్పుడు వెనకకు పోతారు. ఉపయోగం లేని ప్రయాణాలు ఎక్కువగా చేయవలసి వస్తుంది. శుభ కార్యాల విషయంలో ఇంతకుముందు జరిగిన నిర్ణయాలకు, ఏర్పాట్లకు ఇప్పుడు తేడాలు వస్తవి. ఆరోగ్యం తృప్తికరంగా వుండదు. ఉద్యోగ, వ్యాపారాలలో హోదా పెరుగుతుంది. ఈ స్థితిమానికి చిక్కు లేవదానికి కొందరు ప్రయత్నిస్తారు. 29, 30 తేదీలలో విశుద్ధ వ్యాపార వివాదాలు; విరోధుల మధ్య సంధానం.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

కాలం యోగదాయకమైనది. అంటే, డబ్బు హెచ్చుగా గౌరవాల విషయంలో ఏ లోటుపాటూ వుండకున్న మాట. కాని కాంతి, స్థితిమతం తగ్గుతవి. వృత్తి ఉద్యోగాలలో ఒక దరిని పైస్థితి ఏర్పడుతూ వుంటే, దానికి దెబ్బకొట్టడానికి కొందరు సిద్ధపడుతూ వుంటారు. మీ విరోధులు అశాంతికలిగిస్తూ వుంటారు. కుటుంబ పరిస్థితులలో కూడా ప్రతికూల ఏర్పడుతుంది. స్థిరాస్తి అభివృద్ధి ఆలోచనలలో మీతో మిగతా వారు. ఏకీభవించక పోవచ్చు. ఈ వారం చివరి లోజాలలో మీరు దూరపు ప్రయాణాలు చేసే సంవత్సరంలో అస్థిని, దేవాన్ని శక్తులో రక్షించుకొనవలసి వుంటుంది. 2,3 తేదీలలో డబ్బు రాబడి; ఆరోగ్యం.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం శుభదాయం తగ్గుతుంది. ఖర్చులు యెక్కువగానే వుంటుంది. ఈ వారం మీరు యితరుల కోసం మీ వద్ద శక్తి లేకపోయినా ఆడంబరంతో పెద్ద ఖర్చులను భరించి శ్రమ పడవలసి వస్తుంది. బంధువులు రాకపోటం, పోవటం యెక్కువ. ఇంతేకాదు. దీనికితోడు కుటుంబంలోని వారు కూడా మీకు శ్రమ కలిగిస్తారు. ఈ వారం ప్రయాణాలు ఎక్కువగా చెయ్యవలసి వస్తుంది. ఆరోగ్యం పరిగావుండదు. మీరు యితరులకు యివ్వవలసిన అప్పు, డబ్బు నందర్భాలలో ఒత్తిడి వస్తుంది. శుభకార్యప్రయత్నాలు ఒక నిర్ణయానికి రావు. ఈ వారం అంతగా అనుకూల కాలం కాదు. 3,4 తేదీలలో ధర్మ కార్య నిర్వహణ. త్రివృట.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

ఈ వారం గత వారం కన్నా అనుకూలంగా ఉండగల అవకాశాలు ఉన్నవి. డబ్బు విషయంలో మీ మిత్రులు మీకు అవసరమైన సహాయం చేస్తారు. ఈ వారం మీకు ఖర్చుల విషయంలో అవసరావసరాలను జాగ్రత్తగా గుర్తుంచుకొని ప్రవర్తించకపోతే చిక్కుపడతారు. తప్పని సరిగా చిక్కులలో వున్న అప్పుల బాధ్యతలను పైన వేసుకొనవలసి వస్తుంది. వృత్తి ఉద్యోగాల విషయంలో ఈ వారం శ్రమ ఎక్కువ అవుతుంది. బహుశా దూరపు చోట్లకు స్థానచలనం వచ్చే సూచనలు వున్నవి. స్థిరాస్తి విషయంలో వివాదాలు రేగగం అవకాశాలున్నవి. సహనం అవసరం. 29,30 తేదీలలో నిందలు, అప్పులతో తగాదాలు.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

శ్రమకరమైన కాలం. మిమ్ములను ఆనురించి నడువవలసిన మనుష్యులు మీరు తమను అనుసరించి నడవవలసినట్లు చేస్తారు. కాబట్టి మీరు జాగ్రత్తగా వుండటం అవసరం. ఈ వారం ధనాదాయం ఎంత వున్నా మీరు నిర్వహించవలసిన కార్యకలాపాలు చాలక. మీ బంధువులే మిమ్ములను పెద్ద లోటులకు దింపవచ్చు. గౌరవ, ఆడంబరాలకోసం ఎంతో శ్రమ పడవలసి వస్తుంది. వారం మధ్యలో కోర్టు వ్యవహారాల విషయంలో అనుకూల ఫలితం కనబడుతుంది. వృత్తి వ్యాపారాలలో ఈ వారం శుభకాలమే. 4,5 తేదీలలో ప్రమాదభయం త్రివృట.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణ, ధనిష్ఠ 1, 2 పా.]

ఇది పైకి యోగకాలంగా కనబడుతుంది. ఎందుకంటే వృత్తి వ్యాపారాలలో ఈ వారం కొత్తగా కొంత అభివృద్ధి వస్తుంది. గౌరవం, బాధ్యతలు పెరుగుతవి. దీనితోపాటు డబ్బు బరువు కూడా ఒకదానిని ఎక్కువ అవుతుంది. డబ్బు సర్దుబాటు విషయంలో సహాయం చేస్తామన్న అప్పులు సహాయం చేయకపోవచ్చు. అటువంటప్పుడు ఎవరు సహాయం చేస్తారో కనబడక చికాకు కలుగుతుంది. ఆరోగ్యం సరిగా ఉండదు. కుటుంబంలో వ్యవహారాలు, వివాదాలు తలయెత్తేటట్లు కనబడుతుంది. ఇంటికి సజ్జనులు, గురుజనులు రావటం జరుగుతుంది. స్థిరాస్తి శుభకార్యాలలో వేడిలు ఏర్పడుతవి. 2,3 తేదీలలో ప్రయాణాలు, నిందలు, డబ్బు రాబడి.

కుంభం: [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

మాట పలుకుబడితో అనేకమందిని కూడ గట్టుకొని విజయం సాధించవలసిన కాలం. ఈ కాలంలో డబ్బు యిబ్బంది, డబ్బు సర్దుబాటుకు అడ్డంకులు ఎక్కువే. చేతిలోకి వస్తుంది అనుకొన్న మొత్తం సరిగా చేతికి రాదు. ఈ వారం ప్రారంభంలో గౌరవ వ్యవహారాల బాధ్యతలుకొన్నిసార్లు వస్తవి. ఈ నిమిత్తంలో తెలివిలేకుండా ప్రయాణాలు చేయవలసి రావచ్చు. ఆప్తుల శుభ కార్యాల ప్రయత్నాలలో అనుకూలత. కలుసుకుంటారు. గృహ, భూ, వాహనాది సౌఖ్యాలు అధికంగా వస్తవి. భరవసావల్ల పెద్ద చిక్కులు, ఖర్చులు వచ్చే సమయమవచ్చు. వృత్తి, వ్యాపారాలలో గౌరవ మర్యాదలు వస్తవి. 1,2 తేదీలలో వివాద ప్రసంగాలు, అధికారులవల్ల కార్యానుకూలత.

మీనం: [పూర్వ భాద్ర 4 వ పాదం. ఉత్తరాభాద్ర, రేవతి.]

చాలా అనుకూలమైన కాలం. చేతిలో సాధన సంపత్తి తగినంత ఉన్నా, లేకపోయినా పెద్ద వస్తువును సాధించగలుగుతారు. అదృష్టబలం ఎటువంటిదో అనుభవంలో తెలుస్తుంది. అప్రయత్నంగా పెద్ద మొత్తాలుగా డబ్బు చేతిలోకి వస్తుంది. ఎన్ని లోటులబట్టి సాధ్యం కాకుండా వున్న డబ్బు సర్దుబాట్లు ఈ వారం జరుగుతవి. ఈ వారం మధ్య కాలంలో అకస్మాత్తుగా అనారోగ్యం చేసే సూచన లున్నవి. అందువల్ల జాగ్రత్తగా ఉండండి. వృత్తి, ఉద్యోగాలలో గౌరవ ప్రతిష్ఠలు, పలుకుబడి పెరుగుతుంది. 29,30 తేదీలలో పుణ్యయాత్రా ప్రయాణాలు, రాబడిని మించిన ఖర్చులు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు-14.

కావలెను

మా ఫిమేటేషన్ నగలు అమ్మటానికి జీతం మీద కాని, కమిషన్‌మీద కాని, ఏజంట్లు కావలెను. ఆకర్షణీయమైన షరతులు. కాంపిల్ పెట్టకు ఉచిత జాబితాకు, వివరములకు యింగ్లీషులో వ్రాయండి.

MODERN JEWELLERS (A.P.M.)
GOAL BAGH
AMRITSAR.

రూపవాణి

ఫిల్ముల నిడివి తగ్గింపు

దిగుమతుల విషయంలో ఇండియా ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త విధానం పరిణామంగా ఆ విధానాన్ని అనుసరించడంలో అప్పుడప్పుడు చేస్తూ వచ్చిన మార్పుల పరిణామంగా ముడిఫిల్ము సరఫరా యిబ్బందికి ఏర్పో కొంతవరకు మార్గమే తీరిందని చెప్పవచ్చు.

ముడిఫిల్ము సరఫరా నూరింట 40 వంతులు తగ్గించబడింది. ఆ తర్వాత మరో ఇరవై వంతులు తగ్గించబడింది. నిర్మాతలు దేశీయస్థాయిగా చేసిన ఆందోళన పరిణామంగా కొత్త కోత 20 వంతులు రద్దు చెయ్యబడింది.

రీజినల్ రాఫిల్ము అడ్వైజరీ కమిటీలో ముందు తమ అనుమతి పొందనిదే కొత్తగా ఫిలిం నిర్మాణానికి ఎవరూ పూనుకోరాదని హెచ్చరించాయి. ఈ పరిస్థితులలో ఫిలిం వాణిజ్యసంఘంలో నిర్మాతలకు తాము తయారుచెయ్యబోయేచిత్రాల నిడివిని తగ్గించుకోవాలని, ఫిల్మును పొదుపరితనంతో వినియోగించుకోవాలని నచ్చచెప్పడం అవసరం.

నిర్మాతలు పూర్తిగా ఘూడు, మూడున్నర గంటల కాలం ప్రదర్శించబడగల 16, 17, 18, 19 వేల అడుగుల చిత్రాల నిర్మాణానికి ఒకేసారి కూడా ఈ తరహా సమస్యను చాలా తేలికగా పరిష్కారం చేసే ఏర్పాటు చేసుకొన్నవి. నేను పని మీద బయటకెళ్లవలసివస్తే అమ్మకు ఫోనులో చెప్పాలి. ఫిల్ము పనులన్నా మా అమ్మ కడవ తిరిగొస్తాయి అనుకుంటే ఇప్పుడు నేను ఎదురలుంటి. తెలిసిన గంట ఎప్పుడు కొట్టాలో గాని కాలేజీ ఆవరణలో ఒక్క విద్యార్థి గూడ లేక నిశ్శబ్దంగా వుంది. ఆలస్యమయిందని భయంతో సరాసరి క్లాసుకే వెళ్లాను. నా క్లాసులో ప్రిన్సిపాలుగారున్నారు! ఏవి లేక క్లాసు బయట నిలిచి తటపటాయిస్తుండగా ప్రిన్సిపాలుగారు నా వైపు ఉగ్రదృష్టి చూసి "క్లాసు తర్వాత నన్ను కలుసుకొండి"అని ఇంగ్లీషులో గంభీరంగా ఆజ్ఞాపించి నా క్లాసు వాకు వదలివెళ్లారు.

ఇలాగే ఇంకోసారి ఇదే కనకమ్మగారు నా కెదు రైనప్పుడు గూడా మా అమ్మ మాటలు ఖాతరు చేయకుండా కాలేజీకి వెళ్లాను. కాలేజి మెయిన్ గేట్ దాటి మా సహోపాధ్యాయుని చూసే "హలో" అని అన్నది నాకు గుర్తుంది. తర్వాత అరవిందుడు తొక్కినొద్ద బూటుకాలు ఎప్పుడు వుంచానో, ఎప్పుడు జారి క్రిందబడ్డానో విద్యార్థులు చుట్టుముట్టి నన్నదేమీ గుర్తు. ఈ రెండు అనుభవాల తర్వాత శకునాలంటే నమ్మకం లేకపోటానికే నేను చాలా జాగ్రత్తగా కనకమ్మగారు మార్కెట్టుకు వెళ్లిన తర్వాతే ఇల్లు వదలడం అలవాటు చేసుకున్నాను. మా అమ్మ శకునాలంటే నాకు ఎప్పుడూ అలర్జీనే. అవి ఎట్టి 'మూవర్ స్టిమ్యులస్' కథా మరి? కానీ మా అమ్మకు శకునాలంటే తగిని నమ్మకం. కనుక ఆమె మాటలు పాటించక వలనివచ్చిన అప్పుడప్పుడు చిరి లేక.

కనకమ్మగారంటే అమ్మకు ఎందుకో పడేది కాదు. ఆమె ఎల్లప్పుడు ఎదురు వచ్చినా తమరం బాగుపడేదని అంటూనే వుండేది. నేను మాత్రం అమెగారి మాటలు లెక్క చేయకుండా 'తమరం చింతకాయ! నీ చాదస్తం కాకుంటే' అని ఎగరగొట్టి బయలుదేరి వచ్చేవాడిని. ఒకసారి కాలేజీకి బయలుదేరాను. కనకమ్మగారు ఎదురలుంటి. తెలిసిన గంట ఎప్పుడు కొట్టాలో గాని కాలేజీ ఆవరణలో ఒక్క విద్యార్థి గూడ లేక నిశ్శబ్దంగా వుంది. ఆలస్యమయిందని భయంతో సరాసరి క్లాసుకే వెళ్లాను. నా క్లాసులో ప్రిన్సిపాలుగారున్నారు! ఏవి లేక క్లాసు బయట నిలిచి తటపటాయిస్తుండగా ప్రిన్సిపాలుగారు నా వైపు ఉగ్రదృష్టి చూసి "క్లాసు తర్వాత నన్ను కలుసుకొండి"అని ఇంగ్లీషులో గంభీరంగా ఆజ్ఞాపించి నా క్లాసు నాకు వదలివెళ్లారు.

ఇలాగే ఇంకోసారి ఇదే కనకమ్మగారు నా కెదు రైనప్పుడు గూడా మా అమ్మ మాటలు ఖాతరు చేయకుండా కాలేజీకి వెళ్లాను. కాలేజి మెయిన్ గేట్ దాటి మా సహోపాధ్యాయుని చూసే "హలో" అని అన్నది నాకు గుర్తుంది. తర్వాత అరవిందుడు తొక్కినొద్ద బూటుకాలు ఎప్పుడు వుంచానో, ఎప్పుడు జారి క్రిందబడ్డానో విద్యార్థులు చుట్టుముట్టి నన్నదేమీ గుర్తు. ఈ రెండు అనుభవాల తర్వాత శకునాలంటే నమ్మకం లేకపోటానికే నేను చాలా జాగ్రత్తగా కనకమ్మగారు మార్కెట్టుకు వెళ్లిన తర్వాతే ఇల్లు వదలడం అలవాటు చేసుకున్నాను. మా అమ్మ

శ్రీ
కనమలూరు విశ్వనాథం

కూడా ఈ శకునం సమస్యని చాలా తెలివిగా పరిష్కారం చేసే ఏర్పాటు చేసుకొన్నది. నేను పని మీద బయటకెళ్లవలసివస్తే అమ్మకు ఫోనులో చెప్పాలి. ఫిల్ము పనులన్నా మా అమ్మ కడవ తిరిగొస్తాయి అనుకుంటే ఇప్పుడు నేను ఎదురలుంటి. ఈ పనులన్నా మా అమ్మ మంచి శకునం వల్ల నాకు పనులు బాగుతాయనుకంగా,నులువుగా అవుతున్నాయనుకోటం చెప్పలేను.

మా శ్రీమతి తనకు ఆరోగ్యం బాగా లేదని, నన్ను వాళ్ల యింటికి రావలసినదిగా కోరుతూ ఉత్తరం వ్రాసింది. ఉదయం ఏడు గంటల రైలుకు వెళ్తే మధ్యాహ్నం భోజనాతిథిలోనే మామిడి పండ్లు కు పోళరు కావచ్చునని అనుకున్నాను. అంత ఉదయం ఏడు గంటలకల్లా సెంట్రలు చేరుకోవడం కన్నం. ఏరాగో మా తల్లిగారు నన్ను తొందరపెట్టి ప్రయాణానికి సిద్ధం చేశారు. ఆరు గంటల కంటా నేను బయలు దేరే సమయానికి మా అమ్మ తుమరి పెద్ద పాంబాటు చేసింది. నాకు 'మంచి శకునం' అయేటట్టు చేయడం మరచింది. ఇంటి కడవ దిగి నాలుగడుగులు వేశానా లేదో "నెల్లూరు వెళ్తున్నావా నాయనా! ఆమ్మాయి కేరా వుండిట" అని విచిత్రధ్వనులో కక్కెత్తి, మామ్మనుగూడా పొల్దాక్కు కనకమ్మ ఎదుట నిల్చొని తల ఊపుగిపు సవరించుచుటూ వుంది.

శకునం ★

"ఏడ్చినట్టే వుంది." నా కేదోవుంది ఈలోపాల" అని అనుకొని "కానండి" అని ఏడ్వబోక ఒక చిన్న మూలుగు మూలిగి బయటపడ్డాను.

ఈ శకున పరిణామ సెంట్రలే చేతిలోగానే కనపడితేనేమో! మింటలు నుండి సెంట్రలోకు వెళ్లే బస్సు మధ్యలో చెడి కూర్చొనింది. బస్సు దిగి, ఒక రిక్షాలో కూలబడి, సెంట్రల్ జేరే టప్పటికి ఏడు గంటలకు ఇరు నిమిషాల వ్యవధి వుంది. ఎల్లాగో ఒకలాగు టిక్కెట్టు కొని పరుగెత్తుకుంటూ తొప్పుకొంటూ ప్లాటుఫారం చేరే ఏటో ఒక రైలు పెట్టెలో ఎక్కేటప్పటికి తల ప్రాణం లోకకి వచ్చినట్టయింది. గార్డు విజిల్ ఇస్తాడు, రైలు కదులుతూ వుంది. ఇంతలో "దయచేసి అంధుకోండి."అని ఎవరో ప్లాటుఫారం నుండి అన్నట్టు తోచి వెనక్కు తిరిగి చూచాను. ఇరవైయేండ్ల లోపు ఆమ్మాయి ఎడమ చేతిలో బట్టలో చుట్టిన పనస్పువును పట్టుకొని కుడి చేతిలో ఒక బ్యాగ్ పట్టుకొని రైలు ఎక్కడానికి ప్రయత్నిస్తూవుంది. ఆమె సాహసం నాకు భయం, జాలి కలిగించి మామాట మూటనీ తీసుకున్నాను. తర్వాత రైలు వెళ్లగా కదలకూవున్నా పెట్టెలో ఎలాగో జోరభడింది. పెట్టెలో వున్న వాళ్లందరూ ఫెనుస్పాలు ఘూస్తున్నారు. "కాస్త ముందుగానే రాలేకపోయారా! అతవాళ్లని, పిల్లలని వెంట తీసికొని వచ్చేటప్పుడు తొందరగా ఫస్టు క్లాసులో ఎక్కి కూర్చోవాలి."అని వాళ్లలో ఒకాయన నన్ను చూస్తూ అన్నాడు. 'నిజమే' అని సన్నగింపెట్టబోగా ఒక చిరునవ్వులో ఆతని మాటని అభినందించాను. కాని ఆతని మాటల్లోని 'ధ్వని'ని గ్రహించలేక పోయాను. 'ఇలా మాచోండి'అని ఒక కరుణార్ద్ర హృదయుడు తావిచ్చాడు ఒక మూలా. నా వెనుక కైలెక్కిన పాపాన యువతి వెళ్లి కూచున్నది. 'బట్టల మూట'ని ఆమెకు అంతిచేశాను. 'నువ్వు గూడా కూచో వాళుదా' అని ఒక పెద్దావిడ నన్ను ఉద్దేశించి అన్నది. 'పరవాలేదు తెండి' అని నిగ్గు గా నవిగాను. 'నిగ్గెందుకు నాయనా! పరవాలే, వెళ్లి కూచో'అని ఇద్దరు ముగ్గురు పెద్దవాళ్లు కలిసి ఏకగ్రీవంగా నన్ను తొందరచేయగా గన్‌పౌడరుని ఆ మూలే ఒదిగి కూర్చొన్నాను. మనస్సు కొంత కుదుటపడి ఇటంతా కనకమ్మ కటాక్ష మేనా అని యోచనలో బడ్డాను. "ఎక్కడి కెళ్తారు నాయనా"అని ఒక పెద్దావిడ అడిగింది. "నెల్లూరు"అని నేను అంటూండగా నా ప్రక్కనున్న యువతి గూడా 'నెల్లూరు' అని నా గొంతుతో కలిపి జవాబివ్వడం నిజంగా దైవికం. ఆశ్చర్యపడి నేను ఆ మె వైపు చూచాను. ఆ మె గూడా ఆశ్చర్యంతో నన్ను చూస్తూవుంది. అలుసే మా తోడి ప్రయాణీకులకు మాత్రం ఆశ్చర్యం లేకపోయింది. మామూలు దోరణిలో "ఆ, హా" అని నవ్వుతూ మళ్లీ నిద్రలో మునిగిపోటంగా చూస్తూ కూచొన్నారు. కాస్సేపటికి వారి మాటల తోరణి నాకు అర్థమవుతుంది. ఈ పెట్టెలో ఈ మూలా ఒదిగి తగ్గకగా కూర్చొని ప్రయాణం చేసే నేను, ఇరవై యేండ్ల లోపు అమ్మాయి, రెండు బ్యాగులు, బట్టల మూట ఒక చిన్న సంసారం అని వాళ్లు ప్రయాణం చేసే పిల్లలు, పెద్దలు, ఆడవాళ్లు, మగవాళ్లు, కూర్చొన్నవాళ్లు, నిల్చొన్నవాళ్లు అందరు అనుకొన్నారు. నాకు తటస్థించిన, ఈ అనూహ్య పరిస్థితులను గురించి లోలోన వ్యాకులపడ్డాను.

ఇంతలో 'బట్టలమూటలో' నుండి "క్యేర్, క్యేర్" అని ధ్వని బయలుదేరింది. విస్తుపోయి చూస్తున్నాను. మా ఆవిడ "ఆ బ్యాగ్‌లో పాలిసీసా వుంది. దయచేసి అందుకోండి." అని పెల్లగా నాకు మాత్రం వినవడేటట్లుగా చెప్పింది. నా మందమతికి ఏం తోచక పాలిసీసా తీసి అందించాను. ఆవిడ పాలిసీసా కున్న రబ్బరు గొట్టాలు చివరని 'బట్టల మూట'లో తూర్చింది. 'క్యేర్, క్యేర్' కూతలు నిలిచిపోయాయి. ఎదటి వరసలో కూర్చొన్నఒకావిడ "పిల్లకి ఎంతకడుపున్నమ్మా?" అని అడిగినప్రశ్నకి "ఏడు నెలలు దాటాయి"అని మా ఆవిడ' బదులు చెప్పిన తర్వాతగాని నాకు 'బట్టలమూటలో' ఒక చిన్నపిల్ల వుంది అని తోచ లేదు. "నేను నిజంగా ఉదయం ఎవరి ముఖం చూశానో! ఇదేం ఖర్మంతా, బగవంతుడా! అకారణంగా నాకీ సంసారాన్ని అంటగట్టావు"అని నాలో మథన పడుతూ చింతిస్తూ వున్నంతలో గూడూరు స్టేషన్ వచ్చింది. ప్రయాణీకులు ప్లాట్‌ఫారం కాపీలకు, సోడాలకు ఎగబడుతున్నారు. "ఏమండీ! ప్రక్క పెట్టెలో మావాళ్లు వస్తున్నారు. నేను ఈ పెట్టెలో వస్తున్నానని చెప్పి ఫ్యుడే వచ్చేస్తాను. పిల్లాడ్ని ఇక్కడే పడుకోబెట్టి పోతాను. జాగ్రత్తగా చూస్తూ వుంటారా?"అని మా "ఆవిడ" నన్ను ప్రాధేయపడినట్టుగా చెప్పింది. నాకు అతితమైన పరిస్థితులలో నేను కంగారు పడతాను. అట్లు కంగారు పడిన స్థితిలో నాకు తోచించే స్థిమిత ముండదు మెదడులో. "ఓ! అల్లాగే చూసుకొంటానా! వెళ్లి రండి" అని అనేశాను. ఆమె మెరవుతీగవలే మాయమైపోయింది. కైలుకదలినా మా "ఆవిడ" రాలేదు. నాకు కంగారు కలిగి బిడ్డ వైపు, ప్రక్క పెట్టె వైపు చూస్తున్నాను. తోడి ప్రయాణీకులు నన్ను ప్రశ్నార్థకంగాచూస్తున్నారు. "అమ్మాయి ఎక్కడ వాయనా" అని ఒకావిడ అడుగనే అడిగింది. ఆమె ప్రశ్న నాకు కోపం కలిగించింది. "ఆ అమ్మాయి నా భార్య కాదండి!"అని చెప్పేద్దామా అని తోచింది కాని ఎందుకో నేనలా అంటే అందరు నన్ను నమ్మక ఇంకా లేనిపోని అర్థాలు తీస్తారేమో అని "ప్రక్క పెట్టెలో స్నేహితు లుంటే చెప్పేస్తానని పోయింది" అని వీలయినంత తొందరగా తోడి ప్రయాణీకుల వైపు చూశాను. ఏడుపు ఆపేసివుంది. నాకు ప్రాణం కొంత కుదుటపడింది. ముఖంమీద చెమటలు తుడుచుకుంటూ వున్నాను. నా తొడల కింద జిల్లని ఏదో వల్లని స్పర్శ తెలిసింది. అదిరిపడి చూస్తున్నాను గదా మా 'బిడ్డ' మాతృవిసర్జన చేసి, నన్ను గౌరవించి వున్నాడు. నా ప్యాంటు ముద్ద ముద్దగా తడిసిపోయింది. ప్రయాణీకులు అంతరు నన్ను చూసి 'గొల్లని' నవ్వారు. వాళ్లందరికీ నామీద సానుభూతి ఉన్నదు అప్పటి దా స్థితిని చూసి నవ్వు ఆపుకోలేకపోయారు. ఉన్నట్టుండి ఇంతరు ఒక పెట్టున గట్టిగా నవ్వడంతో విన్న బిడ్డ బెదిరి "క్యేర్, క్యేర్"మని అరవడం ప్రారంభించాడు. నాకు అయోమయ స్థితి కలిగింది. అతిరిపోయాను. పెట్టెలో అలజడి ప్రారంభమయింది. బిడ్డ ఏడ్పు నిలవడానికి వారి వారికి తోచిన సలహాలను చెప్పారు. నా కేం పాలుపోక బిడ్డని రెండు చేతుల్లోకి తీసికొని నిలబడ్డాను. ఒక మూల నుండి ఒక పెద్దావిడ "ఒళ ఒళ ఒళ ఒళ పోయా....." అని ప్రారంభిస్తే నేను గూడా అలాగే "ఒళ ఒళ .....పోయా"అని ఆమెను అనుకరించడానికి ప్రయత్నించాను. నన్ను చూసి కొంతమంది కుర్రకుంకలు పకపక నవ్వుతూ న్నారు. నాకు తల తిక్కెత్తిపోతూ వుంది. కంగొక మూల నుండి ఒక బిచ్చగాడు తంబుర మీద "రామ రామతారకం రామణి సీతను బాసి కారడవి పాలు కాలే